GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 349 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శనివారం 28.06.2025 | పేజీలు : 3



## జూరాల ప్రాజెక్టుకు 1,05,000 క్యూసెక్కుల నీరు రాక

**టీ మీడియా,జూన్ 27 ,ఆత్మకూరు :**

వనపర్తి జిల్లా జూరాల ప్రాజెక్ట్ కు భారీగా కొనసాగుతున్న వరద కొనసాగుతున్నది. జూరాల ప్రాజెక్టు పది గేట్లు ఎత్తివేసారు. 12 గేట్లు తెరిచిన వెంటనే కృష్ణానది నీరు శ్రీశైలం వైపు పరుగులు తీశాయి. జూరాల ప్రాజెక్టు పైనుండి ఇన్ ఫ్లో 1,05,000 క్యూసెక్కులు ఔట్ ఫ్లో : 14,14,649 క్యూసెక్కులు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం: 318.516 మీటర్లు,ప్రస్తుత నీటి సామర్థ్యం:317.350 మీటర్లు ఉన్నది. ఎగువ, జూరాల జల విద్యుత్ కేంద్రాలలో 5 యూనిట్లలో ఉత్పత్తి అవుతుంది, దిగువ జూరాల జల ఉత్పత్తి 6 జరుగుతున్నాయి.

# అందరూ హెల్త్తీ, వెల్తీ, హ్యాపీగా ఉండాలనేది లక్ష్యం

## సీఎం చంద్రబాబు నాయుడు



**టి మీడియా,జూన్ 27,అమరావతి బ్యూరో:**

అందరూ హెల్తీ, వెల్తీ, హ్యాపీగా ఉండాలనేది తన లక్ష్యమని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. విజయవాడలో ఏర్పాటు చేసిన జీఎఫ్?ఎస్?టీ టూరిజం కాంక్లేవ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్‌తో కలిసి పర్యటక క్యారవాన్లను సీఎం ప్రారంభించారు. టూరిజం రంగంలో రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. టెక్నాలజీ వల్లఉద్యోగాలుపోతాయనియువతభయపడుతున్నారని కానీ నైపుణ్యం పెంచుకుని స్మార్ట్ వర్క్ చేస్తే ఉద్యోగాలు ఎక్కడికీ పోవని చంద్రబాబు చెప్పారు.ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్రంలో పర్యాటకం అభివృద్ధి చెందేందుకు అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. భవిష్యత్తు అంతా పర్యాటకరంగానిదే అని తాను ఎప్పుడో చెప్పానన్నారు. దశాబ్దాల క్రితమే భారత్‌లో ఐటీ అభివృద్ధి గురించి బిల్‌గేట్స్‌తో చర్చించానని గుర్తు చేశారు. తర్వాత బిల్‌గేట్స్ హైదరాబాద్‌లో ఐటీ కేంద్రం ఏర్పాటు చేశారని చెప్పారు

### టెక్నాలజీ వల్ల ఉద్యోగాలు పోతాయనే భయం వద్దు

### పర్యాటకశాఖకు సలహాదారుగా బాబా రామ్‌దేవ్

ఇటీవల యోగా డేను ఘనంగా జరుపుకున్నామన్న చంద్రబాబు, ఒక్క పిలుపుతో 3 లక్షల మందికి పైగా వచ్చారన్నారు. యోగా డే ఇంతగా విజయవంతం అవుతుందని ఎవరూ ఊహించలేదని, నిర్వహణలో గిన్నిస్ రికార్డు సాధించామని గుర్తు చేశారు. యోగా డేను ఘనంగా నిర్వహించడాన్ని ప్రధాని కూడా ప్రశంసించినట్లు చెప్పుకొచ్చారు. ఆధ్యాత్మికవేత్తగా ఉన్నా బాబా రామ్‌దేవ్ సమాజానికి సేవ చేస్తున్నారని, పర్యాటకశాఖకు సలహాదారుగా ఉండాలని ఆయనను కోరుతున్నానన్నారు.పర్యాటకరంగంలో అనేక ఉద్యోగాలు వస్తాయి: ఆగస్టు 15లోగా అన్ని సేవలనూ ఆన్‌లైన్‌లోనే అందిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. పర్యాటకరంగంలో అనేక ఉద్యోగాలు వస్తాయని, రాష్ట్రంలో వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని బాబా రామ్‌దేవ్‌ను కోరారు. యోగా, మెడిటేషన్ గేమ్ ఛేంజర్ కానున్నాయన్న సీఎం, అన్ని రాష్ట్రాల కంటే ఏపీలోనే సేంద్రియ సాగు ఎక్కువ చేస్తున్నామని గుర్తు చేశారు. టెంపుల్ టూరిజం మరింత అభివృద్ధి కావాలని, మన రాష్ట్రానికి అద్భుతమైన సముద్ర తీరం ఉందని పేర్కొన్నారు. మన రాష్ట్రంలో అనేకచోట్ల అందమైన అటవీ ప్రాంతం ఉందని, పాపికొండలు, కోనసీమ, హార్సిలీహిల్స్‌ను మరింత అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు.మదనపల్లె దేశంలోనే గొప్ప వెల్‌నెస్ సెంటర్‌గా మారాలని కోరుకుంటున్నానని చెప్పారు. ప్రతి రంగంలో సంపద సృష్టించాలనేదే తన లక్ష్యమన్న సీఎం, పర్యాటకరంగానికి పారిశ్రామిక హోదా కల్పించిన ప్రభుత్వం తమదని తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలని, విదేశాల్లో ఉన్న భారతీయుల్లో 35 శాతం తెలుగువాళ్లే అని పేర్కొన్నారు. విదేశాల్లో ఎక్కువ ఆదాయం పొందుతున్నదీ తెలుగువాళ్లేనన్నారు. బకింగ్‌హామ్ కాలువ ద్వారా కాకినాడ-చెన్నై మధ్య వాణిజ్యం జరిగేదని గుర్తు చేశారు.బాబా రామ్‌దేవ్ స్పష్టమైన ప్రణాళికతో ముందుకెళ్తారని కొనియాడారు. దేశంలో 1991 తర్వాత పీవీ ఆర్థిక సంస్కరణలు తెచ్చారని, తర్వాత మనదేశంలో ఐటీ బాగా అభివృద్ధి చెందిందని అన్నారు. దేశీయంగా తయారైన ప్రతి ఉత్పత్తిలో అంతర్జాతీయస్థాయి నాణ్యత ఉండాలన్న చంద్రబాబు, సరైన సమయానికి సరైన వ్యక్తి మనకు ప్రధానిగా ఉన్నారని తెలిపారు. మన దేశంలో బిలియనీర్లు బాగా పెరుగుతున్నారని, పేదవాళ్లను పైకి తెచ్చేందుకు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.సరైన ప్రణాళికతో ముందుకెళ్తే ప్రజలే గొప్ప సంపదగా మారతారన్న సీఎం, టెక్నాలజీ వల్ల ఉద్యోగాలు పోతాయని యువత భయపడుతున్నారన్నారు. నైపుణ్యం పెంచుకుని స్మార్ట్ వర్క్ చేస్తే ఉద్యోగాలు ఎక్కడికీ పోవని, దేశంలోనే ప్రముఖ టూరిస్ట్ హబ్‌గా ఏపీ మారాలని కోరుకుంటున్నామన్నారు. పర్యాటకరంగం అభివృద్ధిపై ఏటా సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం టూరిజం బ్రోచర్ సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. అదే విధంగా వివిధ సంస్థలతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ టూరిజం కాంక్లేవ్‌లో సీఎం చంద్రబాబు, బాబా రామ్‌దేవ్, మంత్రి దుర్గేష్, ఎంపీ కేశినేని చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టులో జగన్‌కు ఊరట..

### తక్షణ చర్యలు తీసుకోవద్దని ఆదేశించిన కోర్టు



**టి మీడియా,జూన్ 27, అమరావతి బ్యూరో:**

గుంటూరు కారు ప్రమాదం కేసులో మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తాత్కాలికంగా ఊరట లభించింది. సింగయ్య మృతి కేసులో వైఎస్ జగన్ వేసిన పిటిషన్‌పై విచారణను జూలై 1కి వాయిదా వేసింది హైకోర్టు. అప్పటివరకు ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు, సింగయ్య మృతికి కారణమైన జగన్ కారును అధికారులు పరిశీలించారు. సింగయ్య మృతి కేసును కొట్టేయాలంటూ వైఎస్ జగన్‌తోపాటు వైసీపీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, పేర్ని నాని, విడదల రజినీ కూడా పిటిషన్లు దాఖలు చేయడంతో అన్నింటినీ కలిపి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విచారించింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణ మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. అప్పటివరకూ తొందరపాటు చర్యలు తీసుకోవద్దని అధికారులను కోర్టు ఆదేశించింది.మరోవైపు పల్నాడు జిల్లా పర్యటనలో వైఎస్ జగన్ ప్రయాణించిన కారును తనిఖీ చేశారు రవాణాశాఖ అధికారులు. జగన్ కారు ఢీకొని వృద్ధుడు సింగయ్య మృతి చెందడంతో.. ఇప్పటికే కారును స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో కారు ఫిట్‌నెస్‌ను పరిశీలించారు.జూన్ 18వ తేదీన వైఎస్ జగన్ పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలోని రెంటపాళ్లలో పర్యటించారు. ఈ క్రమంలో గుంటూరు సమీపంలో జగన్ కాన్వాయ్ వెళుతోంది. సింగయ్య అనే వృద్ధుడు ప్రమాదవశాత్తు జగన్ కారు కిందపడి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు పోలీసులు. వైఎస్ జగన్‌తో పాటు ఆయన కారు డ్రైవర్ రమణారెడ్డి, పీఏ నాగేశ్వర్‌రెడ్డి, వైసీపీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, పేర్ని నాని, విడదల రజనిని నిందితులుగా చేర్చారు. ఈ కేసును క్వాష్ చేయాలంటూ వీరంతా వేర్వేరుగా హైకోర్టును ఆశ్రయించారు.

# జగన్నాథరథ యాత్రలో అపశృతి

### భక్తులపైకి దూసుకెళ్లిన ఏనుగు

**టి మీడియా, జూన్ 27, గోల్వాడ్:**

గుజరాత్‌లోని గోల్వాడ్ సమీపంలో జరిగిన జగన్నాథ రథయాత్రలో ఘోరమైన అపశృతి చోటుచేసుకుంది. యాత్రలో పాల్గొన్న ఏనుగు అకస్మాత్తుగా భక్తులపై దూసుకెళ్లడంతో తొక్కిసలాట జరిగింది. చాలామంది గాయపడ్డారు, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. ఘటన కు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సిఉంది.

జగన్నాథ రథ యాత్రలో అపశృతి.. భక్తులపైకి దూసుకెళ్లిన ఏనుగు!గుజరాత్‌లోని గోల్‌వాడ దగ్గర జగన్నాథ రథయాత్రలో అపశృతి చోటు చేసుకుంది. యాత్రలో భాగంగా ఉన్న ఏనుగు ఒక్కసారిగా భక్తులపైకి దూసుకెళ్లింది. దీంతో భక్తులంతా భయంతో బయటికి పరుగులు తీయడంతో తొక్కిసలాట జరిగింది. తొక్కిసలాటలో గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం. కాగా, ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.ఘనంగా పూరీ జగన్నాథ రథయాత్ర..ఒడిశాలోని ప్రసిద్ధ పూరీ జగన్నాథ రథయాత్ర ఈ రోజు ఘనంగా ప్రారంభమైంది. కన్నుల పండుగగా జరిగే ఈ యాత్రను చూడడానికి దేశ, విదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. ఈ రథయాత్రలో భక్తులు జగన్నాథుడు, ఆయన సోదరసోదరీమణులు బలభద్రుడు, సుభద్రలకు చెందిన రథాలను లాగుతారు. ఈ ముగ్గురు దేవుళ్లు ముందుగా గుండిచా ఆలయానికి వెళ్లి అక్కడ కొంత కాలం గడుపుతారు. తరువాత అక్కడ నుంచి జగన్నాథ



ఆలయానికి తిరిగి వస్తారు. అంటే జూన్?27న మొదలైన ఈ రథయాత్ర జులై 8న ముగ్గురు దేవతలు తమ ప్రధాన మందిరానికి తిరిగి రావడంతో ముగుస్తుంది. 12వ శతాబ్దం నుంచి నేటి వరకు ఏటా పూరీ జగన్నాథుని రథయాత్ర అంగరంగ వైభవంగా జరుగుతూనే ఉంది.భద్రతా ఏర్పాట్లు..పూరీ జగన్నాథుని రథయాత్రకు దేశ, విదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలిరావడంతో అధికారులు 10,000 మంది భద్రతా సిబ్బందిని నియమించారు. వీరిలో ఒడిశా పోలీసులు సహా సెంట్రల్ ఆర్మ్?డ్? ఫోర్స్? (సీఏపీఎఫ్)కు చెందిన 8 కంపెనీలు ఉన్నాయి. నిఘా కోసం పోలీసులు పూరీ పట్టణంలో 250కి పైగా ఆర్టిఫీషియల్? ఇంటెలిజెన్స్?-ఎనేబుల్డ్ కెమెరాలు అమర్చారు.

## 68 రోజుల్లోనే పంట చేతికొచ్చే కొత్త వంగడం

3లో..

## మావోయిస్టు లేఖపై స్పందించిన మంత్రి సీతక్క

### ఒక మహిళ అని కూడా చూడకుండా




**టి మీడియా,జూన్ 27, హైదరాబాద్ బ్యూరో:**

మావోయిస్టుల పేరుతో ఇటీవలె మంత్రి సీతక్కపై ఒక లేఖ వెలుగులోకి వచ్చింది. తాజాగా ఆ లేఖపై సీతక్క స్పందించారు. ఆ లేఖలో ములుగులో ఆదివాసీల గెంటివేతపై ఎందుకు మాట్లాడటం లేదు తెలంగాణలో ఆదివాసీల పరిరక్షణ బాధ్యత సీతక్కదే, ముకేశ్ అంబానీ, గౌతం అదానీల కోసమే జీవో 49. ఆ జీవోతో కుమ్రంభీం, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు మాయం కావడం పక్కా! ఆదివాసీల గురించి రాహుల్‌గాంధీ చెప్తున్నదేమిటి రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు చేస్తున్నదేమిటి? పోడు భూములకు పట్టాలు, రైతుభరోసా ఇవ్వాలంటూ మావోయిస్టు రాష్ట్ర కమిటీ పేరుతో ఒక లేఖ సంచలనం సృష్టించింది. అది నిజంగానే మావోయిస్టులు రాసిన లేఖనా లేక ఎవరైనా కావాలని తనపై కుట్రతో లేఖను సృష్టించారా అని అనుమానం వ్యక్తం చేస్తూ.. దానిపై నిజం తేలాల్సి ఉందని అన్నారు.ఇంకా మంత్రి మాట్లాడుతూ.. “నాపై మావోయిస్టుల పేరుతో వచ్చిన లేఖ బాధాకరం. 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో తొలిసారి ఆదివాసి బిడ్డకు మంత్రి పదవి దక్కితే కొందరు జీర్ణించుకోలేకపోతున్నారు. నా పర్సనాలిటీని దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నారు. అది మావోయిస్టుల లేఖా..? లేక నేనంటే గిట్టని వాళ్లు కుట్రపూరితంగా సృష్టించిన లేఖా..? అనేది తేలాల్సి ఉంది. ఆ లేఖను ముందుపెట్టి కొందరు నాపై రాజకీయ కక్షను వెళ్లగక్కుతున్నారు.నన్ను ఓడించాలని నాడు వంద కోట్ల వరకు పెట్టారు. నాకు మంత్రి పదవి వచ్చినప్పటినుండి ఎప్పుడు దించాలి అని చూస్తున్నారు జి ఓ 48ను రద్దు చేయాలని తీర్మానం చేశాం. ప్రతిపక్షంలో పోరాటం.. అధికారంలో సమస్యల పరిష్కారమే నా బాధ్యత. నేను ఒక మహిళను అని కూడా చూడకుండా బాధాకరంగా ప్రచారాలు చేస్తున్నారు. అట్టడుగు వర్గాల కోసమే నా పోరాటం.. ఆరాటం. గత ప్రభుత్వంలో చెట్లకు కట్టేసి కొట్టారు. ఆదివాసి బిడ్డను టార్గెట్ చేసి విమర్శలు చేస్తున్నారు. నిన్నటిదాకా అధికారంలో ఉన్నది మీరే కదా.. ఆదివాసీలకు ఎందుకు భూమి ఇవ్వలేదు.” అని మంత్రి సీతక్క అన్నారు.

## ఎప్‌సెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

### మూడు విడతల్లో ఈఏపీసెట్ కౌన్సెలింగ్

### జులై 7 వరకు స్లాట్ బుకింగ్‌కు అవకాశం




**టి మీడియా,జూన్ 27, హైదరాబాద్ బ్యూరో:**

తెలంగాణ ఈఏపీసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్?ను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి విడుదల చేసింది. మూడు విడతల్లో ఈఏపీసెట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. రేపటి నుంచి జులై 7 వరకు స్లాట్ బుకింగ్?కు అవకాశం కల్పించారు. వచ్చే నెల 6 నుంచి 10వ తేదీ వరకు వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం ఇచ్చారు. వచ్చే నెల 14, 15 తేదీల్లో తొలి విడత మాక్ సీట్ల కేటాయింపు ప్రక్రియ ఉంటుంది. వచ్చే నెల 18లోపు మొదటి విడత సీట్లను కేటాయిస్తారు.

#### రెండో విడత

వచ్చే నెల 25 నుంచి రెండో విడత కౌన్సెలింగ్ చేపట్టి 26 నుంచి ధ్రువపత్రాల పరిశీలన, 26, 27 తేదీల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశం ఇస్తారు. వచ్చే నెల 30లోపు రెండో విడత సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. జులై 31 నుంచి ఆగస్టు 2లోపు విద్యార్థులు రిపోర్టింగ్ చేసే అవకాశం ఇచ్చారు.

#### మూడో విడత

ఆగస్టు 5 నుంచి ఈఏపీసెట్ మూడో విడత కౌన్సెలింగ్ చేపట్టారు. ఆగస్టు 6న ఈఏపీసెట్ ధ్రువపత్రాల పరిశీలన చేస్తారు. ఆగస్టు 6, 7 తేదీల్లో తుది విడత వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఆగస్టు 10లోపు సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. ఆగస్టు 11 నుంచి 13లోపు విద్యార్థులు రిపోర్టింగ్ చేసే అవకాశం కల్పించారు. ఆగస్టు 18, 19 తేదీల్లో ఇంటర్నల్ స్లైడింగ్ ఆప్షన్లకు అవకాశం ఇచ్చారు. ఆగస్టు 22లోపు ఈఏపీసెట్ ఇంటర్నల్ స్లైడింగ్ సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు.

#### 16 ప్రాంతాల్లోని 124 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహణ

ఎప్?సెట్? పరీక్షలు ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా ప్రవేశ పరీక్షలు పూర్తవ్వగా, మే నెల 2, 3, 4 తేదీల్లో ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలను పూర్తి చేశారు. ఫార్మా, అగ్రికల్చర్ విభాగంలో 81,198 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా, ఇంజినీరింగ్ విభాగంలో 2.07 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. రాష్ట్రవ్యాప్తంగా 16 ప్రాంతాల్లోని 124 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు.

## పురపాలక ఎన్నికలపై హైకోర్టులో పిటిషన్

3లో..

# ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**టీ మీడియా,జూన్ 27,పెద్దపల్లి బ్యూరో :**

జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను యుద్ధ ప్రాతిపదికన గ్రౌండింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, వన మహోత్సవం,ఉపాధి హామీ పనుల పై ఎంపిడిఓ లు, ఎంపిఓ లు,సంబంధిత అధికారులతో మండలాల వారీగా సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ లో మన జిల్లా చాలా వెనుకబడి ఉందని అన్నారు. జిల్లాలో మంజూరు చేసిన 4 వేల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు క్షేత్ర స్థాయిలో ప్రారంభమయ్యేలా చూడాలని జిల్లాలో గ్రౌండ్ చేసిన ఇండ్ల వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.స్థానిక ఎమ్మెల్యేలు,ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ లబ్ధిదారులతో ఇండ్ల నిర్మాణం ప్రారంభించాలని, నిధులకు ఎక్కడైనా ఇబ్బంది ఉంటే మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించాలని,జిల్లాలో భారీ వర్షాలు కురవక ముందే ఇండ్ల గ్రౌండింగ్ , బేస్మెంట్ పనులు పూర్తి చేసేలా



చర్యలు తీసుకోవాలని అన్నారు.వన మహోత్సవం కార్యక్రమం క్రింద ప్రతి మండలంలో నిర్దేశించుకున్న మొక్కల పెంపకం లక్ష్యాల ప్రకారం ఉపాధి హామీ పథకాన్ని వినియోగిస్తూ,గుంతల తవ్వకం పనులు జూలై 10 లోపు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.గుంతల తవ్వకం పనులలో ఉపాధి హామీ కూలీలకు తప్పనిసరిగా 307 రూపాయల కూలి వచ్చేలా చూడాలని, ఎక్కడైనా తక్కువ వస్తే అధికారుల జీతం నుంచి కట్ చేసి చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.1 మీటర్ కంటే ఎత్తు తక్కువ ఉన్న మొక్కలు నాటడానికి వీలు లేదని అన్నారు.అవెన్యూ ప్లాంటేషన్ 100 శాతం మొక్కలు కాపాడాలని, వాతావరణ పరిస్థితుల వల్ల ఎక్కడైనా అవెన్యూ ప్లాంటేషన్ లో మొక్క మరణిస్తే వెంటనే మరో మొక్క ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో 100 శాతం వ్యక్తిగత టాయిలెట్ ప్రతి ఇంటికి ఉండేలా చూడాలని,నూతనంగా నిర్మిస్తున్న టాయిలెట్ వివరాలను ఆన్ లైన్ లో ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని,గ్రామీణ ప్రాంతాలలో డ్రైయిన్ వద్ద ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని, ప్రతి గ్రామంలో కనీసం 5 సామాజిక ఇంకుడు గుంతలు నిర్మించాలని కలెక్టర్ ఆదేశించారు.ఉపాధి హామీ పనులకు సంబంధించి పెండింగ్ పనులు త్వరితగతిన క్లోజ్ చేయాలని,గతం కంటే అధికంగా వైద్య నిర్ధారణ పరీక్షలు క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్నామని, డెంగ్యూ,మల్లేరియా వంటి సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని,ప్రతి వారానికి ఒకసారి ప్రతి వీధిలో తప్పనిసరిగా ఫాగ్గింగ్ చేయాలని, గ్రామాల్లో ఎక్కడ నీరు నిల్వ ఉండడానికి వీలు లేదని, రోడ్ల పై ఎక్కడైనా నీరు నిల్వ ఉంటే తప్పనిసరిగా ఆయిల్ బాల్స్ వేయాలని అన్నారు.చేయూత పెన్షన్ తీసుకునే వృద్ధులైన లబ్ధిదారులు మరణిస్తే వారి స్థానంలో వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే పెన్షన్ మంజూరు చేయాలని, చనిపోయిన వృద్దులకు చేయూత పెన్షన్ పంపిణీ నిలిపివేయాలని అన్నారు.భవన నిర్మాణ అనుమతులు,ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ సకాలంలో జారీ చేయాలని అన్నారు.కేజ్ వీల్స్ వాహనాలు రోడ్డుపై ప్రయాణం చేయడానికి వీలు లేదని,గ్రామాలలో రెగ్యులర్ గా టాం టాం వేయాలని,పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ పారిశుధ్య నిర్వహణ పనులు ప్రాధాన్యతతో చేపట్టాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ఎం.కాళిందిని, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహేందర్ మృతికి టి డబ్ల్యూజెఎఫ్ సంతాపం

**టీ మీడియా జూన్ 27 వరంగల్ బ్యూరో:**



మొన్నటికి మొన్న దత్తురెడ్డి అకాలమరణం మరువకముందే మరో సీనియర్ జర్నలిస్టు హన్స్ ఇండియా వరంగల్ బ్యూరో చీఫ్ ఆడెపు మహేందర్ (55) గురువారం గుండె పోటుతో మృతి చెందటం జర్నలిస్టు సమూహాన్ని శోకసంద్రంలో ముంచింది. ఆడెపు మహేందర్ మృతికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యుజెఎఫ్)బొాక్క దయాసాగర్ ,రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ తోపాటు హనుమకొండజిల్లా అధ్యక్షులు టీవీ రాజు,ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దామెర రాజేందర్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధ పడుతూ తుదిశ్వాస విడువటం బాధాకరం. ఆడెపు మహేందర్ హన్స్ ఇండియా దిన పత్రికలో గత పది హేను సంవత్సరాలు గా ఉమ్మడి వరంగల్ బ్యూరో చీఫ్ గా కొనసాగుతు జర్నలిస్టు సమూహాతో పాటు ఈ ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలకు సుపరిచితుడిగా ఉన్నారు. ఆయన స్వస్థలం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్. తనదైన శైలిలో అనేక పరిశోధనాత్మక కథనాలు రాశారు. హైదరాబాద్, ఖమ్మం జిల్లాలో జర్నలిస్ట్ గా పని చేశారు. ఆయన మృతికి టిడబ్ల్యూజెఎఫ్ సంతాపం ప్రకటిస్తు, వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.






## దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలి

**టీ మీడియా, జూన్ 27, వనపర్తి బ్యూరో :**



బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్ పై దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని శ్రీరంగాపూర్ బిసి పొలిటికల్ జెఏసి గ్రామ అధ్యక్షుడు సోప్పరి రమేష్, దయానంద్ ముదిరాజ్,బిసి పొలిటికల్ జేఏసీ మదనాపురం మండల అధ్యక్షులు బి,మహేందర్ నాయుడు కోరడమైనది.బీసీ నాయకుడు రాచాల యుగంధర్ వాహనంపై దుండగుల దాడినీ ఖండించారు. ఒక బీసీ నాయకుడిగా గౌడ సామాజికవర్గ ప్రజలను రాజకీయంగా చైతన్య పరుస్తూ ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూ అందరిని కలుపుకునే వ్యక్తీ పై దాడి హేయమైన చర్యగా భావించారు.బీసీల కోసం దశాబ్దాలుగా ఉద్యమాలు చేస్తూ ప్రజా సమస్యల తన సమస్యలుగా భావిస్తూ జిల్లాలనే కాకుండా రాష్ట్రస్థాయిలో కూడాఅన్నిసమస్యలు పరిష్కరిస్తూ ముందుకెళ్తున్నటువంటి బీసీల ముద్దుబిడ్డ యుగంధర్. దుండగులను 24 గంటల్లో అరెస్టు లేని పక్షాన రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో అన్ని బీసీ సంఘాలు కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం అన్నారు.దమ్ము ధైర్యం ఉంటే ముందు వచ్చి ఎదుర్కోవాలి అంతేగాని పిరికిపందల వచ్చి దాడి చేస్తే భయపెడితే భయపడే వ్యక్తి కాదు మా అన్న ఎన్ని సమస్యలు ఎదురైన ప్రజల కోసం ప్రశ్నిస్తూనే వారికి న్యాయం చేసే వరకు పోరాడుతాడు అన్నారు.

# ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు

- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**టీ మీడియా , జూన్ 27 , పెద్దపల్లి బ్యూరో**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని జాఫర్ ఖాన్ పేట, ఎదులాపూర్, పెద్దరాతుపల్లి, వెన్నంపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు %ఒ% ప్రారంభోత్సవాలు , ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు పోసి లబ్ధిదారులకు పట్టాలను అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు .
ముందుగా జాఫర్ ఖాన్ పేట, గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనం మరియు పెద్దరాతుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె ధవాఖాన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణా రావు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 5 లక్షల నిధులతో ఇందిరమ్మ మంజూరు చేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. గత ప్రభుత్వం ఏ ఒక్కరికి కూడా ఇండ్లు మంజూరు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందన్నారు. కూనారం వ్యవసాయ పరిశోధన కేంద్రం రావడానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి మాజీ ఎమ్మెల్యే గిట్ల ముకుంద రెడ్డి గారని అన్నారు. వ్యవసాయ పరిశోధన కేంద్ర అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తామన్నారు. కూనారం వ్యవసాయ పరిశోధన కేంద్రంలో అగ్రికల్చర్ బీఎస్సీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందిస్తుందన్నారు. మూడు నెలల సన్న బియ్యం ఒకేసారి అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. పెద్దపల్లి లో బస్సు డిపో పూర్తయితే ప్రతి గ్రామానికి బస్సు వస్తుంది అన్నారు. చివరి ఆయకట్టు ప్రాంతాలకు సాగునీరు అందించమని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు వ్యవసాయ మార్కెట్, సింగిల్ విండో చైర్మన్లు మరియు మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులకు సన్మానం

**టీ మీడియా, జూన్ 27, వనపర్తి బ్యూరో :**

నూతనంగా ఎన్నికైన వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా ద్యారపోగు వెంకటేష్, కమ్మర్ రహిమాన్ కు దళితవాడ 21 వ వార్డు ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.21వ వార్డు మహిళా అధ్యక్షురాలు గంధం చిట్టెమ్మ, శ్రీనివాసులు,గంధం రవి శ్రీ, గంధం మహేష్, ఈరపోగు అంజి,మున్సిపల్ లక్ష్మణ్, 21 వ వార్డు ఆర్పి లీలా జ్యోతి, జి ఆనంద్,జి కృష్ణమ్మ,వెంకటమ్మ, కొత్తపేట చంద్రమ్మ, లక్ష్మి దేవమ్మ, తిరుమలమ్మ అందరు కలిసి స్వీటు తినిపించి దళితవాడ 21 వ వార్డు ప్రజలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.



## డివి కృష్ణ ఆశయాలను కొనసాగిస్తాం

- గుజ్జుల సత్యనారాయణ రెడ్డి

**టీ మీడియా,జూన్ 27,గోదావరిఖని :**

టియుసిఐ కార్యాలయంలో సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో విప్లవ ఉద్యమానికి వన్నెతెచ్చిన నాయకుడు,ఆదర్శ విప్లవ కమ్యూనిస్టు నేత,ప్రజాపంథా పోరాటాలకు పునాది వేసిన ఉద్యమ నిర్మాణకర్త కామ్రేడ్ దుర్గంపూడి వెంకట కృష్ణ(డి.వి.కె) మూడవ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ... తను చిన్నతనంలోనే ఉద్యమం వైపు ఆకర్షితులై అంచలంచెలుగా ఎదుగుతూ ప్రభుత్వ లేబర్ ఆఫీసర్ గా ఉన్నప్పటికీ వారి ఉద్యోగానికి రాజీనామా చేసి, ఉద్యమాలవైపు డివికె అన్న నడిచాడని అన్నారు. కార్మిక సంఘం స్థాపించి అనేక మంది నాయకులను విప్లవం వైపు నడిపాడని, బీడీ కార్మికుల అభ్యున్నతి కోసం,జీవన భృతి కోసం పోరాటం చేశాడు అన్నారు.తాను నమ్మిన రాజకీయ సైద్ధాంతిక విషయాల మీద ఏనాడు ఊగిసలాడకుండా చివరిదాకా నిలబడ్డాడు అని గుర్తు చేశారు.అదేవిధంగా పార్టీలోని విధానాలను వ్యతిరేకిస్తూ నిర్మాణంలో మార్పులు అవసరమని,2022 ఫిబ్రవరిలో సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా పార్టీని నెలకొల్పి అదే సంవత్సరంలో అన్న అమరుడయ్యారు అని తెలిపారు.మనదేశంలో మతోన్మాదం పెచ్చరిల్లి బిజెపి,ఆర్ఎస్ఎస్ శక్తులు రెచ్చగొడుతూ పౌరహక్కులను,దేశ బహుళతత్వాన్ని చిదిమివేస్తూ ఫాసిజం మార్గంలో నడక సాగిస్తున్నదని,దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్లకు అప్పగిస్తూ సామాన్య ప్రజలపై మారణహోమాన్ని, నిర్బంధకాండను ప్రయోగిస్తుంది అన్నారు.సమానత్వం కోసం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వాల కోసం, హక్కుల కోసం,అసమానతలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు.ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడుతూ సోషలిస్టు సమాజాన్ని సాధించడమే మనం డివి కృష్ణ అన్నకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్,జిల్లా కమిటీ సభ్యులు గొల్లపల్లి చంద్రయ్య,గూడూరి వైకుంఠం,మార్త రాములు పుల్లూరి నాగభూషణం, కలువల రాయమల్లు, బుషిపాక దేవయ్య,ధర్మాజీ నరసయ్య,గాజుల సారంగపాణి,తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రై డే డ్రై డే తడి పొడి చెత్త సేకరణ నిర్వహణ

**టీ మీడియా ,జూన్ 27 ,ఆత్మకూరు:**

100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమం, తడి చెత్త - పొడి చెత్త సేకరణ మరియు వ్యర్థాల నిర్వహణపై అవగాహన కార్యక్రమం పలు వార్డులలో %ూతీశీంబఙ్మ% స్ట్రామ్ వాటర్ - డ్రైన్ క్లీనింగ్,రోడ్ల వెంబడి ఉన్న పిచ్చి మొక్కలు తొలగించడం 2వ వార్డులో జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చికెనే శశిధర్ , సి హెచ్ ఓ , హెచ్ ఈ ఓ, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, మెడికల్ సిబ్బంది, ఏఎన్ఎం లు, మెప్మా, ఆర్పీలు, ఆశ వర్కర్లు వార్డు ప్రజలు పాల్గొన్నారు.







## ఉనికి చాటుకోవడానికి ఊకదంపుడు ఉపన్యాసాలు

- సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడే నైతిక హక్కు మీకు లేదు
- శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

**టీ మీడియా, జూన్ 27, వనపర్తి బ్యూరో :**

పాలమూరు రంగారెడ్డిలో నార్లాపూర్ నుంచి ఏదులకు వచ్చే లింకు కెనాల్లే పూర్తికాలేదు నీళ్లు వస్తాయని మాట్లాడడం మీ అవగాహన రాహిత్యానికి నిదర్శనం.సిఎపి సమావేశ మందిరంలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యేలు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బీఅర్ఎస్ నాయకులు సత్యదూరమైన ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం హాస్యాస్పదం అనివనపర్తి శాసనసభ్యులు తూడిమేఘారెడ్డి అన్నారు. జూరాల ప్రాజెక్టులోని 62 గేట్లల్లో 58 గేట్లుబాగున్నాయని నాలుగు గేట్లకు మరమ్మత్తులు అవసరం ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించి తగిన చర్యలు చేపట్టిందని త్వరలోనే నాలుగు గేట్లను సైతం పటిష్టపరుస్తామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.నాడు టెండర్లు పిలిచి నిధులు మంజూరు చేయని బీఅర్ఎస్ నాయకులు నేడు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ అంతా అయిపోయినట్లు తామేదో గతంలో ఉద్ధరించినట్లు మాట్లాడడం వారి ఉనికిని కాపాడుకోవడం కోసమే తప్ప వేరొకటి కాదని ఆయన అన్నారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు 90శాతం పూర్తయిందని కేవలం 10 శాతం పనులు పూర్తి చేస్తే నీళ్లు ఇవ్వవచ్చునని మాట్లాడడం హాస్యాస్పదమన్నారు.నార్లాపూర్ నుంచి ఏదులకు వచ్చే లింకు కెనాల్లే నేటికీ పూర్తి కాలేదని నీళ్లు ఎలా వస్తాయని వారు ప్రశ్నించారు.నాడు ఎన్నికల స్టంట్ కోసం ఆన్ చేసిన మోటర్లు సిఎం హెలికాప్టర్ దిగేలోపే బంద్ అయ్యాయన్నారు.వారు అడిగినట్లు 10% పనులకు కావలసిన 3వేల కోట్ల రూపాయలను ఇప్పిస్తామని చేతనైతే ప్రాజెక్టు పూర్తి చేసి చూపియాలని వారు సవాల్ విసిరారు.కుర్చీలు వేసుకుని కూర్చుని ప్రాజెక్టులను పూర్తి చేస్తామని మాట్లాడి.అందిన కాడికి దండుకున్న నాటి మాజీ మంత్రులకు ఎమ్మెల్యేలకు ప్రాజెక్టులపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు.డిండి ప్రాజెక్టు విషయంలో ఆరోపణలు చేసే ముందు ఆ పాపం ఎవరిదని ఆలోచించాలన్నారు.2019 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి అప్పటి నీటిపారుదల శాఖ మంత్రులు నార్లాపూర్, ఏదుల, ఒట్టెం రిజర్వాయర్లకు సంబంధించి సర్వేలు చేసి చెప్పింది మీరే అనేది మరిచిపోయి నేడు నిస్సిగ్గుగా మాట్లాడడం హాస్యాస్పదం.వనపర్తి జిల్లాలోని ప్రాజెక్టులపైనే సరైన అవగాహన లేని మీరు రాష్ట్ర ప్రాజెక్టుల గురించి, మా ముఖ్యమంత్రి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో ఘోర పరాజయమైన మీరు నేడు స్థానిక సంస్థల ఎన్నికల్లో కనీసం ఇజ్జత్ అయిన కాపాడుకోవాలని ఇలాంటి నీతిమాలిన నిందారోపణలు వేయకూడదన్నారు.లోకల్ బాడీ ఎన్నికల్లో సైతం మీకు గుండు సున్నే మిగులుతుందన్నారు.



## పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు విడుదల

**టి మీడియా,జూన్ 27, హైదరాబాద్ బ్యూరో:**

తెలంగాణ పదో తరగతి సప్లిమెంటరీ ఫలితాలను విద్యాశాఖ విడుదల చేసింది. జూన్ 3 నుంచి జూన్ 13 వరకు జరిగిన టెన్త్ సప్లి ఎగ్జామ్ పేపర్స్ ను జూన్ 14 నుంచి 16 వరకు స్పాట్ వాల్యూయేషన్ చేశారు. పదో తరగతి సప్లిమెంటరి పరీక్షలకు 42,834 మంది దరఖాస్తు చేసుకోగా.. 38,741 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 28,415 మంది ఉత్తీర్ణలయ్యారు. పదో తరగతి సప్లిమెంటరీ ఫలితాల్లో 73.35 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాలురు 71.05 శాతం, బాలికలు 77 శాతం ఉత్తీర్ణత సాధించారు. సప్లిమెంటరీ ఫలితాల్లో జనగామ జిల్లా 100 శాతం ఉత్తీర్ణతతో టాప్ లో నిలిచింది. సంగారెడ్డి జిల్లాలో అత్యంత తక్కువగా 55.90 శాతం ఉత్తీర్ణత నమోదైంది.పదో తరగతి సప్లిమెంటరీ ఫలితాలను బోర్డు ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కు సంబంధించిన www.bse.telangana.gov.inలో చూసుకోవచ్చు. రీకౌంటింగ్ కావాలనుకునే విద్యార్థులు జూలై 7 లోపు ఒక్కో సబ్జెక్టుకు 500 రూపాయల చొప్పున చెల్లించి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. రీ వెరిఫికేషన్ కోసం ఒక్కో సబ్జెక్టుకు 1000 రూపాయిలు చెల్లించాల్సి ఉంటుంది.



## పేదోని సొంతింటి కల కాంగ్రెస్ లక్ష్యం

**టీ మీడియా, జూన్ 27, మక్తల్ :**

మక్తల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు, యువజన, మత్స్యశాఖ మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత పదేళ్లలో ఒక్కటంటే ఒక్కటి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని అన్నారు. ఇంకా గ్రామాలలో అక్కడక్కడ నాడు కాంగ్రెస్ ప్రభుత్వమే ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లె కంటికి కనిపిస్తున్నాయని అన్నారు. నేడు ఇస్తున్నది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలియజేశారు. కొందరు ఇల్లు కట్టుకోవడం మొదలు అయ్యాక డబ్బులు రావని అమాయకపు ప్రజలను మధ్యపెడుతున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మొదలు అయ్యాక వచ్చే దశల వారీగా డబ్బులు మీ ఖాతాలో జమ అవుతాయని, అందుకు నాది హామీ అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ నాయకులు మరియు లబ్దిదారులు, వారి కుటుంబ సభ్యులు.

# ఓల్డ్ ఏజ్ హోమ్‌లో ఘోరం

- వృద్ధుల కాళ్లు, చేతులు కట్టేసి, బంధించి



**టి మీడియా, జూన్ 27, ఢిల్లీ బ్యూరో:**
దిల్లీ నోయిడాలో సెక్టార్? 55లోని ఆనంద్? నికేతన్? వృద్ధాశ్రమంలో అవమానకర సన్నివేశాలు వెలుగులోకి వచ్చాయి. అక్కడ ఉంటున్న వృద్ధులను జంతువులాగా కాళ్లు, చేతులు కట్టేసి గదుల్లో బంధించారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్? అవడం వల్ల అధికారులు ఆ వృద్ధాశ్రమంపై దాడులు నిర్వహించారు. అక్కడ ఉన్న 40 మందిని సురక్షితంగా రక్షించి ప్రభుత్వ వృద్ధాశ్రమానికి తరలించనున్నారు.

**కాళ్లు, చేతులు కట్టేసి బందీలుగా గదుల్లో**
రాష్ట్ర మహిళా కమిషన్? సభ్యురాలు డా. మీనాక్షి భరాలా తెలిపిన వివరాల ప్రకారం నోయిడాలో సెక్టార్? 55లోని ఆనంద్? నికేతన్? వృద్ధాశ్రమంలో ఓ వృద్ధురాలిని కట్టేసి గదిలో బంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరలయ్యింది. ఇది కాస్త లఖ్?నవూలోని సాంఘిక సంక్షేమ శాఖకు చేరుకుంది. దీంతో అధికారుల ఆదేశాల మేరకు డా. మీనాక్షి బృందం పోలీసులతో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలోనే అక్కడ బందీగా ఉన్న 40 వృద్ధులను సురక్షితంగా రక్షించి, ఆశ్రమాన్ని సీజ్? చేశారు. తనిఖీలు చేస్తున్నప్పుడు ఓ వృద్ధురాలు గదిలో బందీగా ఉందని ఆమె ఒంటిపై సరైన దుస్తులు కూడా లేవని అధికారులు తెలిపారు. చాలా మంది పురుషుల ఒంటిపై కూడా దుస్తులు లేవని పేర్కొన్నారు. ఆశ్రమంలో వారిని చూసుకోవడానికి సరైన సిబ్బంది లేరని, రోజూవారి పనులు వారే చేసుకుంటున్నారని తెలిపారు. ముఖ్యంగా చాలా మంది వృద్ధుల దుస్తులు మలమూత్రవిసర్జనలతో తడిసిపోయాని చెప్పారు. ఇన్ని రోజులు వారు చాలా నరకం అనుభవించి ఉంటారని అధికారులు వివరించారు.

**రెండున్నర లక్షల రూపాయలు వసూలు**
అయితే, విశ్వసనీయ సమాచారం ప్రకారం ఆనంద నికేతన్ వృద్ధాశ్రమంలో ధనిక కుటుంబాలకు చెందిన వారి తల్లిదండ్రులు కూడా ఉన్నారు. వీరిని చూసుకోవడానికి ప్రతి వ్యక్తి వద్ద నుంచి రెండున్నర లక్షల రూపాయలు తీసుకుంటారు. దీనితో పాటు భోజన వసతి కోసం నెలకు ఆరు వేల రూపాయలు అదనంగా తీసుకుంటారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడినప్పుడు అంతా బాగానే ఉందని వారు చెప్పేవారని సమాచారం.

# 68 రోజుల్లోనే పంట చేతికొచ్చే కొత్త వంగడం

- ఏడాదికి 5 పంటలు సాగు! -



**టి మీడియా,జూన్ 27,వ్యవసాయ ప్రతినిధి:**
మారిన లైఫ్ ?స్టైల్, ఆహారపు అలవాట్ల కారణంగా ఎదురవుతున్న అనేక సమస్యలకు సంపూర్ణ పోషక విలువలు ఉండే చిరుధాన్యాలు (మిల్లెట్స్?) పరిష్కార మార్గంగా మారాయి. క్రమేణా మిల్లెట్ల వినియోగం పెరుగుతుండటంతో రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రలు, ఊదలు, సామలు, అరికెలను మరింతగా వినియోగంలోకి తెచ్చేందుకు విస్తృతంగా పరిశోధనలు జరుగుతున్నాయి. ఇక్రిశాట్ (అంతర్జాతీయ మెట్ట ప్రాంతాల పంటల పరిశోధన సంస్థ) రాగులపై పరిశోధనలు చేసి, 'ర్యాపిడ్ రాగి' అనే పేరుతో ఓ సరికొత్త వంగడాన్ని అభివృద్ధి చేసింది. శనగలు, కందుల తర్వాత స్పీడ్ బ్రీడింగ్ విధానంలో సైంటిస్ట్?లు నాలుగేళ్ల వ్యవధిలోనే దీన్ని తయారు చేశారు. సాంప్రదాయిక రకాల కంటే ఎన్నో రెట్లు మేలైనదిగా గుర్తింపు పొందిన ఈ రకాన్ని తాజాగా ఇక్రిశాట్ విడుదల చేసింది.

**ప్రయోజనాలెన్నో**
దేశంలో జొన్న, సజ్జల తర్వాత మూడో అత్యంత ముఖ్యమైన చిరుధాన్యంగా రాగి పంట గుర్తింపు పొందింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లక్ష ఎకరాల్లో, తెలంగాణలో 13 వేల ఎకరాల్లో సాగవుతోంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్నటువంటి వంగడాలతో పంట కాలం 135 రోజులుగా ఉండటంతో ఏడాదికి 2 పంటలు మాత్రమే సాధ్యమవుతున్నాయి.ఇక్రిశాట్ కొత్త వంగడం 'ర్యాపిడ్ రాగి' పంట 68 రోజుల్లోనే చేతికొస్తుంది.దీంతో ఏడాదిలో 5 పంటలను పండించవచ్చు.విత్తనం వేసిన తర్వాత సత్వరమే అది మొలకెత్తుతుంది.తక్కువ పూతతో మొక్క మరింత వేగంగా ఎదుగుతుంది.ఎక్కువ కాంతి, ఉష్ణోగ్రత, తేమ నుంచి తట్టుకోవడంతో పాటు తక్కువ నీటితో సాగవుతుంది.ర్యాపిడ్? రాగి సాగుతో ఏడాదికి 75-100 టన్నుల దిగుబడి : ప్రస్తుతం పండిస్తున్నటువంటి రాగి పంటకు సగటున 26-29 డిగ్రీల సెల్సియస్? ఉష్ణోగ్రత అవసరం. కానీ అంతకంటే తక్కువ టెంపరేచర్? ఉన్నప్పటికీ ర్యాపిడ్? రకం పంట అధిక దిగుబడినిస్తుంది. ప్రస్తుతం ఎకరమునకు 7.5 నుంచి పది టన్నుల వరకు దిగుబడినిస్తోంది. అంటే ఎకరానికి పదిహేను టన్నుల నుంచి ఇరవై టన్నుల దిగుబడి మాత్రమే నన్నమాట. ర్యాపిడ్ రాగి సాగుతో ఏడాదికి 75 నుంచి 100 టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నారు.ర్యాపిడ్ రాగి అత్యుత్తమ వంగడమని ఇక్రిశాట్ సీనియర్ సైంటిస్ట్ శోభన్ సజ్జా తెలిపారు. ఇది రైతులకు లాభాలను అందించడంతో పాటు సాగును రెండున్నర రెట్ల మేరకు పెంచి మిల్లెట్స్?(చిరుధాన్యాలు) మరింత అందుబాటులోకి తెస్తుంది. మున్ముందు ఇతర చిరుధాన్యాలపైనా పరిశోధనలకు చేపట్టి, మెరుగైనటువంటి రకాలను రూపొందించే యత్నాల్లో ఉన్నామని ఆయన వివరించారు.



# జర్నలిస్టుల సేవలు మరువలేనివి

- ఈద జనసేన జిల్లా అధ్యక్షుడు కూస సతీష్

**టీ మీడియా,జూన్ 27,పెద్దపల్లి బ్యూరో:**
నిరంతరం ప్రజా సమస్యల కోసం శ్రమించే జర్నలిస్టుల సేవలు మరువలేనివని ఈద జనసేన జిల్లా అధ్యక్షుడు కూస సతీష్ అన్నారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఊశన్నపల్లి ఆంజనేయస్వామి ఆలయం వద్ద జర్నలిస్టు యూనియన్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన బాలే శివప్రసాద్ ను స్థానిక నాయకులతో కలిసి శాలువాలతో సన్మానించి స్వీట్లు తినిపించి సత్కరించారు. ఈ సందర్భంగా సతీష్ తో పాటు పలువురు మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తి సమాజంలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండకడుతూ సామాన్యులకు సంక్షేమ పథకాలు అందేందుకు కృషి చేసే వృత్తి జర్నలిజం అని పేర్కొన్నారు. జర్నలిస్టు శివప్రసాద్ సూర్య దినపత్రికలో పనిచేస్తూ మండలంలోని సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులకు, ప్రభుత్వానికి తెలియజేస్తూ వార్త కథనాలు రాయడం సంతోషదాయకం అన్నారు. బాలే శివప్రసాద్ మా గ్రామానికి చెందినవారు కావడం మాకెంతో గర్వకారణమని, శివప్రసాద్ మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు అనుముల రాజిరెడ్డి, ఆవుల తిరుపతి, అనుముల చంద్రయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ ముస్కు కొండాల్, లక్కమారి కాపు సంఘం నాయకులు ఆవుల రామన్న, మంద తిరుపతి, ఆవుల సాయి, ముస్కు రామన్న, మేడిద వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఈ కష్టం ఏ తల్లికి రాకూడదు

- రెప్పపాటులో నుజ్జునుజ్జయిన బిడ్డ



**టి మీడియా,జూన్ 27, హైదరాబాద్ బ్యూరో:**
స్కూల్‌కి లేటవుతోందనే తొందరో.. లేదంటే పక్కన వెళ్తున్న వాహనాల వేగాన్ని అంచనా వేయడంలో పొరపాటో..! కారణం ఏదైతేనేం పసివాడి ప్రాణం టిప్పర్ టైర్ కింద నలిగిపోయింది. హైదరాబాద్ మల్లంపేటలో జరిగిన ఈ ప్రమాద దృశ్యాలు కన్నీరుపెట్టిస్తున్నాయ్..! ఉదయాన్నే బాబును స్కూల్‌లో డ్రాప్ చేసేందుకు తల్లి తీసుకువెళ్తుండగా.. టూవీలర్‌ను టిప్పర్ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది.
ఈ కష్టం ఏ తల్లికి రాకూడదు – రెప్పపాటులో నుజ్జునుజ్జయిన బిడ్డని చూసి ముక్కలయిన హృదరెప్పపాటులో టిప్పర్‌కి పిల్లాడి ప్రాణం బలైపోయింది. టిప్పర్‌ను ఓవర్‌టెక్ చేయబోయి టూవీలర్ అదుపుతప్పింది. టిప్పర్ అంచుకి టూవీలర్ తాకడంతో తల్లీకొడుకులు కిందపడిపోయారు. టైర్ కింద పడిపోయిన బాలుడు అభిమన్యు రెడ్డి స్పాట్‌లోనే మృతి చెందాడు.యాక్సిడెంట్ ఎలా జరిగిందో.. ఏం జరిగిందో ఆ తల్లికి కూడా అర్థం కాలేదు. కిందపడిన పిల్లాడిని ఒళ్లోకి తీసుకుబోయి షాకైపోయింది. టిప్పర్ టైర్ ఆ పిల్లాడి తలపై నుంచి వెళ్లడంతో నుజ్జునుజ్జయిపోయింది. ఈ దృశ్యాలు బ్లర్ లేకుండా చూస్తే తట్టుకోలేనంత కలవరపాటుకు గురి చేసేలా ఉన్నాయి. అందుకే.. వాటిని ఇవ్వడం లేదు. బాలుడిని ఎత్తుకున్న తల్లి క్షణం పాటు పొత్తిళ్లలో పొదివి పట్టుకుంది.. కానీ నిర్జీవంగా వేళ్లాడిపోతున్న పిల్లాడిని చూసి తట్టుకోలేక గుండెలు పగిలేలా కన్నీరు పెట్టింది. కాసేపటికి స్పాట్‌కి చేరుకున్న తండ్రి వేదన కూడా వర్ణనాతీతం.. కొడుకుని కోల్పోయిన షాక్ నుంచి ఇంకా వాళ్లు తేరుకోలేకపోతున్నారు. హైదరాబాద్ మల్లంపేట్ దగ్గర్లో ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానిక స్కూల్‌లో బాబు అభిమన్యు ఒకటో తరగతి చదువుతున్నట్లు పోలీసులు తెలిపారు.అరసెకను ఆగి ఉంటే ప్రాణం నిలబడేది.. ఊహించని ప్రమాదం జరిగినప్పుడు మనం చాలాసార్లు ఇలా అనుకునే ఉంటాం.. ఇది కూడా అలాంటి ఘటనే.. రెప్పపాటులో జరిగిన ఘోరానికి పిల్లాడు బలైపోయాడు. మరికొద్ది నిమిషాలైతే స్కూల్‌కి వెళ్లిపోయేవాడు.. ఫ్రెండ్స్‌కి హాయ్ చెప్పేవాడు.. అసెంబ్లీలో ప్లేయర్ చేసేవాడు.. టీచర్ చెప్పే పాఠాలు వినేవాడు. కానీ.. ఈలోపే ఊహించని విధంగా ముంచుకొచ్చిన మృత్యువు పిల్లాడిని మింగేసింది.స్కూల్‌కి లేటవుతుందనే తొందరో, లేదంటే పక్కన ఉన్న వాహనాల స్పీడ్‌ని అంచనా వేయడంలో పొరపాటో కానీ.. యాక్సిడెంట్‌లో టూవీలర్ స్కిడ్ అవడం.. చిన్న బాబు స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోవడం అందరి హృదాయల్నీ కలచివేస్తోంది.



# వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**టీ మీడియా, జూన్ 27,మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని డి.పోచంపల్లి మున్సిపాలిటీ, సారెగూడెంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ దేవస్థానం 6వ వార్షికోత్సవంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వేదపండితుల ఆశీర్వచనల మధ్య ఆలయ కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాసరెడ్డి, డి.పోచంపల్లి మాజీ కౌన్సిలర్ యం.రాము గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు నాగరాజు, సదానందం, యాదగిరి, మచ్చుంధర్ రావు, కొల్తూరు మల్లేష్, శంకర్, రాజు, కె శ్రీశైలం, లక్ష్మీనారాయణ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# వేం నరేందర్ రెడ్డిని కలిసిన కోలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, జూన్ 27,మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో జీడిమెట్ల గ్రామ ప్రజలు లక్ష్మి గంగా ఎనక్లేవ్ సంక్షేమ సంఘ ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు శ్ వేం నరేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం132 డివిజన్ లోని వెన్నెలగడ్డలో గల సెంట్ ఆంథోని స్కూల్ నుండి వెన్న చెరువు కట్ట, జీడిమెట్ల గ్రామం మీదుగా లక్ష్మీ గంగా ఎనక్లేవ్ వరకు నూతనంగా 60 ఫీట్ల రోడ్డు మంజూరు అయిందని జిహెచ్ఎంసి వారు ఇచ్చిన నోటీసులను పురస్కరించుకొని అట్టి రోడ్డు నిర్మాణం జరిగినచో అనేక ఆస్తి నష్టమై ఎంతోమంది ఇల్లు కూల్చ ద్రాయాల్సి వస్తుంది కాబట్టి ఇది ప్రజలకు చాలా ఇబ్బందులు కలిగించే అంశం కాబట్టి అట్టి నూతనంగా జిహెచ్ఎంసి వాళ్లు ఇచ్చిన నోటీసులకు వ్యతిరేకంగా రోడ్డును రద్దు చేయగలరని మనవి చేయడం జరిగినది. అనంతరం ఈ విషయం పై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రావణ్ కుమార్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కౌశిక్, ఆర్గనిసింగ్ సెక్రటరీ రమణ రెడ్డి, రాఘవేందర్ రావు , సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు

**టీ మీడియా, జూన్ 27 మంచిర్యాల బ్యూరో:**
శ్రీరాంపూర్ ఏరియా లోనీ ఆర్కే 7 ఏ లో పని చేస్తున్న సింగరేణి కార్మికులకు ఏ ఆపదలో అయిన రాత్రి పగలు అని తేడా లేకుండా అహర్నిషలు కార్మికులకు అండగా నిలుస్తున్న ఐ ఎన్ టియుసి ఫిట్ సెక్రటరీ మహేందర్ జన్మదిన వేడుకలు కార్మికులు చాల ఆనందంగా జరుపుకోవడం జరిగింది కార్యక్రమలో అసిస్టెంట్ ఫిట్ తిరుపతి ఐ ఎన్ టియుసి నాయకులు నరేష్, గట్టు రాజు,సతీష్, ఆలీ మరియు ఐ ఎన్ టియుసి నాయకులు పాల్గొన్నారు అసిస్టెంట్ ఫిట్ తిరుపతి మాట్లాడుతూ మన ఆర్కే 7 ఏ లో ఇంకా కార్మికులకు అండగా ఉంటారని మన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మా అందరికీ సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు అలాగే ఫిట్ సెక్రటరీ మహేందర్ మాట్లాడుతూ ఎల్లవేళలా నేను కార్మికులకు అండగా ఉంటానని మీకు ఎలాంటి సమస్య వచ్చిన నా దృష్టికి తీసుకురావాలని వెంటనే సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని మన ప్రియతమా నాయకుడు కార్మిక మంత్రి వివేక్ మరియు జనక్ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపడతానని అన్నారు.



# ప్రభాస్ అదిరే ఎంట్రీ, క్లైమాక్స్‌లో విష్ణు తాండవం

- కన్నప్ప' ట్విట్టర్ రివ్యూ

**టి మీడియా, జూన్ 27,సినిమా ప్రతినిధి :**
టాలీవుడ్? హీరో మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్?గా తెరకెక్కింది 'కన్నప్ప'. ముకేశ్ కుమార్ ఈ సినిమాను తెరకెక్కించారు. అత్యంత భారీ బడ్జెట్?తో ఈ సినిమాను మోహన్? బాబు నిర్మించారు. హీరో విష్ణు ఈ సినిమా కోసం దాదాపు పదేళ్లుగా కష్టపడ్డారు. స్టార్ నటులు ప్రభాస్, మోహన్?లాల్, అక్షకయ్ కుమార్ తదితరులు నటించడం వల్ల సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అలా ఎన్నో అంచనాలతో శుక్రవారం కన్నప్ప సినిమా థియేటర్లలో విడుదలైంది.

**సినిమా టాక్ ఎలా ఉందంటే?**
మార్నింగ్ షో చూసిన ప్రేక్షకులు తమ అభిప్రాయాలు సోషల్ మీడియా ట్విట్టర్?లో వెల్లడిస్తున్నారు. ఈ సినిమాలో ఫస్ట్ హాఫ్ యావరేజ్?గా ఉందని, కానీ, సెకండ్ హాఫ్ మాత్రం అదిరిపోయిందని అంటున్నారు. తొలి భాగంలో చెప్పుకోదగ్గ సన్నివేశాలు లేకపోయినా, డైరెక్టర్ సినిమాను రెండో భాగంలో అమాంతం పైకి లేపారట. ముఖ్యంగా ప్రభాస్ ఎంట్రీ, విష్ణు నటన సినిమాకు ప్లేస్ అయ్యిందంటున్నారు. క్లైమాక్స్?లో ఆఖరి 20 నిమిషాలు మాత్రం విష్ణు కెరీర్ బెస్ట్ పెర్ఫార్మెన్స్ అని మెచ్చుకుంటున్నారు.ఫస్ట్? హాఫ్?లో బీజీఎమ్, కొన్ని సీన్స్? తప్పితే చెప్పుకోదగ్గగా లేదని, ద్వితీయార్థంలో మాత్రం ప్రభాస్, విష్ణు స్క్రీన్ ప్రజెన్స్, నటున, విజువల్స్ సినిమాలో హైలైట్ అని ఓ నెటిజన్ పోస్ట్ షేర్ చేశారు. ఇక ప్రీ ఇంటర్వెల్?లో సినిమా పిక్?అప్ అవుతుందని, సెకండ్ హాఫ్?లో భక్తితో డైరెక్టర్? సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లారని ముఖ్యంగా క్లైమాక్స్? అదిరిపోయిందని మరో నెటిజన్ పోస్ట్ చేశారు.

# పురపాలక ఎన్నికలపై హైకోర్టులో పిటిషన్

## ఎందుకు నిర్వహించట్లేదో తెలపాలని నోటీసులు




**టి మీడియా,జూన్ 27, హైదరాబాద్ బ్యూరో:**
పురపాలక ఎన్నికలపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. విచారణ జరిపిన హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. సకాలంలో ఎన్నికలు ఎందుకు నిర్వహించడం లేదో కారణం తెలపాలన్న హైకోర్టు విచారణ వచ్చే నెల 11వ తేదీకి వాయిదా వేసింది.3 నెలల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించండి : తెలంగాణ హైకోర్టులో స్థానిక సంస్థల ఎన్నికలపై దాఖలైన పిటిషన్లకు సంబంధించిన తుది తీర్పును ఈ నెల 25న న్యాయస్థానం వెలువరించింది. గ్రామ పంచాయతీ ఎన్నికలను 3 నెలల్లో నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. వీలైనంత త్వరగా 30 రోజుల్లో వార్డుల విభజన పూర్తిచేసి, ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘానికి సూచించిన విషయం తెలిసిందే.

# అందాల జలపాతం

-అసౌకర్యాల స్వాగతం



**టీ మీడియా,జూన్ 27,ఆదిలాబాద్ :**
చుట్టూ ఎత్తైన గుట్టలు రాతి శిలల నుంచి జాలువారే సెలయేటి పరవళ్లు, అల్లంత దూరం నుంచే గలగల అంటూ పారే నీటిదారల చప్పుళ్లు, మనసును పులకరింపజేసే ప్రకృతి ఒడిలో దాగిన అందమైన సోయగం కుంటాల జలపాతం. తెలంగాణలో అత్యంత పేరుగాంచిన జలపాతానికి మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచీ పర్యాటకుల వచ్చి ప్రకృతి అందాలను వీక్షిస్తారు. కానీ దీనిపై పర్యాటకశాఖ మాత్రం ఏర్పాట్ల కల్పనలో ఏమాత్రం దృష్టి సారించకపోవడం బాధాకరం. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఇక్కడ ఇబ్బందులు తప్పడం లేదు.

**ఆదమరిస్తే ప్రమాదం**
ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రం నుంచి 12 కిలోమీటర్ల దూరంలో కుంటాల జలపాతం ఉంటుంది. ఇక్కడ కనీస వసతులు లేకపోవడంతో పర్యాటకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జలపాతాన్ని దగ్గరగా చూడాలంటే తప్పనిసరిగా 404 మెట్లు దిగి ఎక్కాల్సి ఉంటుంది. ఈ క్రమంలో చాలాచోట్ల మెట్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఏ కొంచెం ఆదమర్చినా పడిపోయే ప్రమాదం ఉంది.జలపాతం కింది భాగంలో మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక ఇక్కడకి వచ్చే పర్యాటకులకు ఇబ్బందిగా మారింది. ఇక్కడ ఏర్పాటు చేసిన సిమెంటు బల్లలు సైతం సరిగా లేకపోవడంతో పర్యాటకులు కూర్చోటానికి కూడా ఇబ్బందికరంగా మారింది. మరోవైపు వర్షం కురిస్తే తల దాచుకునేందుకు షెడ్లు, దుస్తులు మార్చుకునేందుకు రక్షణ కూడా లేదు. పైన ఏర్పాటుచేసిన మూత్రశాలలు, మరుగుదొడ్లకు తలుపులు చెడిపోయాయి.

**వినియోగంలోకి రాని గుడారాలు**
రెండేళ్ల క్రితం రూ.లక్షల ఖర్చు చేసి ఏర్పాటు చేసిన గుడారాలు నేటికీ వినియోగంలోకి రావడం లేదు. దూర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులు ఇక్కడ విశ్రాంతి తీసుకునేందుకు అన్ని రకాల సదుపాయాలతో వీటిని ఏర్పాటు చేశారు. పర్యాటకులకు సౌకర్యంగా లోపల కుర్చీలు, బెడ్డుతో పాటు మూత్రశాల సైతం ఉంటుంది. దాదాపుగా ఆరు గుడారాలు ఉన్నా వాటిని వినియోగంలోకి తీసుకురావడం లేదు.

**హామీలు నెరవేరేదన్నాడు**
జలపాతాన్ని దగ్గరగా వీక్షించాలన్నా ప్రస్తుతం కష్టతరమైన పనే. ఎంతో దూరం నుంచి వచ్చిన వారికి అదో తీరని లోటుగా మిగిలిపోతోంది. ఇలాంటి పరిస్థితులలో సమస్యను పరిష్కరించేందుకు అక్కడ రోప్?వేతో పాటు జలపాతం కింది భాగంలో ఆనకట్ట కట్టి పడవలు ఏర్పాటు చేసేలా కొన్నేళ్ల క్రితం ప్రతిపాదనలు పంపారు. కాని నేటికీ ఆ ప్రతిపాదనలపై అతీగతీ లేదు. వీటిని ఏర్పాటు చేస్తే పర్యటకుల తాకిడి మరింత పెరగడంతో పాటు వీక్షించేందుకు ఇబ్బందులు తీరే అవకాశం ఉంటుంది.

**పనుల దశలోనే రిసార్ట్**
పర్యటకుల సౌకర్యార్థం జలపాతానికి సమీపంలో ఎకో టూరిజం ఆధ్వర్యంలో రిసార్ట్ నిర్మాణం కోసం రూ.3.81 కోట్లు నిధులు మంజూరయ్యాయి. అయినా ఈ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. ఈ ఏడాది సైతం పర్యాటకులకు వినియోగంలోకి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. త్వరగా ఈ పనులు పూర్తి చేస్తే ఇబ్బందులు తీరే అవకాశం ఉంది. ఈ దిశగా పర్యటక శాఖ దృష్టి సారిస్తే ఆదిలాబాద్ జిల్లాకు పర్యాటకుల తాకిడి మరింతగా ఉంటుంది.

# లాడ్జిలో వ్యభిచారం.. ఇద్దరు అరెస్ట్



**టీ మీడియా,జూన్ 27-నాయుడుపేట :**నాయుడుపేట పట్టణంలో శ్రీకాళహస్తి హైవే వద్దశివ సాయి లాడ్జిలో వ్యభిచారం బయటపడింది. వ్యభిచారం నిర్వహిస్తున్న నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నాయుడుపేట పట్టణంలోని శ్రీకాళహస్తి హైవే వద్ద శివ సాయి లాడ్జిలో వ్యభిచారం జరుగుతుందని సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు. లాడ్జిలో వ్యభిచారం జరుగుతుందని సమాచారం మేరకు దాడి చేయడం జరిగిందని ఈ దాడుల్లోయువతితోపాటు లాడ్జి ఓనర్ అయిన జయ రామయ్య నాయుడుని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నాయుడుపేట అర్బన్ సీఐ బాబి తెలియజేశారు.